## క్లుప్తంగా

### సేవతోనే సన్మార్గం



పేదలకు వస్త్రదానం చేస్తున్న బాలకృష్ణ

బోట్‌క్లబ్‌: ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవ ర్చుకోవాలని లయన్స్‌ క్లబ్‌ పూర్వ గవర్నర్‌ బాదం బాలకృష్ణ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా క్లబ్‌ పూర్వ గవర్నర్‌ మాదిరెడ్డి బాబుజీ రావు 80వ జన్మదినం సందర్భంగా మంగళ వారం స్థానిక విముక్తి కాలనీలోని పేదలకు వస్త్రదానం, అన్నదానం నిర్వహించారు. బాలకృష్ణ మాట్లాడుతూ, సేవ ద్వారానే మనిషి మంచి మార్గంలో పయనించవచ్చన్నారు. పశి్చమ గోదావరి జిల్లాలో పలు సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్న బాబూజీరావును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌ సఖి సభ్యులు డి.సునీత, ఎస్‌.నాగలక్ష్మి, కె.విజయ లక్ష్మి, సీహెచ్‌ సావిత్రి, లక్ష్మీకుమారి తదిత రులు పాల్గొన్నారు.

### విద్యార్థులు వృద్ధిలోకి రావాలి

బోట్‌క్లబ్‌: సాంకేతికత ఉపయోగించుకుని విద్యార్థులు వృద్ధిలోకి రావాలని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్‌ అన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అన్న వరం సత్యదేవ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మం గళవారం మేరా యువ భారత్‌ కార్యక్రమం జరి గింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామ్‌కుమార్‌ మాట్లాడుతూ, నూతన ప్రయోగాలపై విద్యా ర్థులు దృష్టి సారించాలన్నారు. కళాశాల ప్రిన్సి పాల్‌ రామ్మోహన్‌, లెక్చరర్లు పాల్గొన్నారు.

### పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా

ఆర్డీవో మల్లిబాబు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మల్లిబాబు

కాకినాడ సిటీ: నిర్ణీత ప్రమాణాల మేరకు ఇళ్ల స్థలాలకు అర్హత కలిగిన లబ్ధిదారులను పారద ర్శకంగా ఎంపిక చేయాలని కాకినాడ ఆర్డీవో ఎస్‌ మల్లిబాబు అధికారులను ఆదేశించారు. ఎంపిక విధానంలో క్షేత్ర స్థాయిలో పూర్తి స్థాయి విచారణ చేసి, అర్హులను గుర్తించాలన్నారు. అదే విధంగా ఆర్‌ఓఆర్‌ కేసులు, నీటి తీరువా వసూళ్లు, రేషన్‌ కార్డు దరఖాస్తులు, పీజీఆర్‌ ఎస్‌ దరఖాస్తులపై, అభ్యంతరం లేని భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి ఫ్రీ హోల్డ్‌ గ్రామస్థాయిలో, మండల స్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉం డాలని నిర్దేశించారు. రీ సర్వేలో వచ్చే దరఖా స్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. ల్యాండ్‌, రెవెన్యూ తదితర అంశాలల్లో ఎప్పటికప్పుడు సమీక్షించి, నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పరి పాలనాధికారి డీబీఏ చైనులు, తహసీల్దార్లు వి.జితేంద్ర, ఎస్‌ఎల్‌ఎన్‌ కుమారి, పి.త్రినాథ రావు, కె.చిన్నారావు, జీఆర్‌ ఠాగూర్‌, కె.సత్య నారాయణ, కె.చంద్రశేఖరరెడ్డి, కృష్ణ, దుర్గాప్ర సాద్‌, సౌజన్య, పిఠాపురం మున్సిపల్‌ కమిష నర్‌ కనకరావు తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ సినిమాలు

ఆనంద్‌ సినిమాస్‌: సూపర్‌మ్యాన్‌, జురాసిక్‌ వరల్డ్‌ రీ బర్త్‌, ఓభామ అయ్యోరామ, కుబేర

| | |
|---|---|
| దేవీ మల్టీప్లెక్స్‌: | ఓ భామ అయ్యో రామ, మార్గన్‌, ది 100 |
| లక్ష్మి: | సూపర్‌మ్యాన్‌ |
| సత్యగౌరి: | వర్జిన్‌ బాయ్స్‌ |
| తిరుమల: | తమ్ముడు |
| సీఅండ్‌సీ: | సూపర్‌మ్యాన్‌ |
| సీఅండ్‌సీ–2: | కుబేర |
| శ్రీప్రియ: | జురాసిక్‌ వరల్డ్‌ రీ బర్త్‌ |
| పద్మప్రియ: | సూపర్‌మ్యాన్‌ |

# ఓక్‌ ట్రీ వేడుకలకు సన్నద్ధం

- జేఎన్‌టీయూకే ఇంజినీరింగ్‌ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి
- మూడు రోజుల పాటు నిర్వహణ
- 2008లో దివంగత సీఎం వైఎస్సార్‌ కృషితో కాకినాడలో స్థాపన



జేఎన్‌టీయూకే కళాశాల

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఎన్‌టీయూ కాకినాడ ఇంజినీరింగ్‌ కళాశాల 1946లో ఏర్పడిం ది. అప్పట్లో ఇది ఉమ్మడి మద్రాస్‌లో ఉండేది. ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రం ఏర్పడ్డాక 1972లో జేఎన్‌ టీయూ హైదరాబాద్‌ యూనివర్సిటీ స్థాపించగా, కాకినాడ, అనంతపురం, హైదరాబాద్‌ ఇంజినీరిం గ్‌ కళాశాలలు హైదరాబాద్‌ యూనివర్సిటీ ఆధీ నంలో ఉండేవి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖరరెడ్డి హయాంలో 2008 ఆగస్టులో జేఎన్‌ టీయూ కాకినాడ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. దాని ఆధీనంలోకి జేఎన్‌టీయూ కాకినాడ కళాశాలను తీసుకొచ్చారు. పూర్వ కళాశాల ఏర్పడి 2026 జూలై నాటికి 80 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఓ ఏడాది ముందుగా పూర్వ విద్యా ర్థులతో పాటు, కళాశాల యాజమాన్యం ఓక్‌ ట్రీ జూబ్లీ వేడుకలను ఏడాది పాటు నిర్వహించేం దుకు సిద్ధమైంది. 2020 జూలై 16వ తేదీన ప్లాటినం వేడుకలు నిర్వహించగా, అప్పటి ఉన్నత విద్యా మండలి చైర్మన్‌ కె.హేమచంద్రారెడ్డి, మెట్రో రైల్‌ మాజీ ఎండీ ఈ.శ్రీధర్‌ దీనిని వర్చువల్‌ విధానంలో ప్రారంభించగా, అప్పటి వీసీ రామలింగరాజు, ప్రిన్సిపాల్‌ బాలకృష్ణ కళా శాల ఆవరణలో శ్రీకారం చుట్టారు. రెండేళ్ల పాటు విద్యార్థులకు అకడమిక్‌ వర్క్‌షాపులు, ప్రముఖు లతో సెమినార్లు నిర్వహించారు.

**ప్రముఖులెందరో..**

ఇదే కళాశాలలో ఇంజినీరింగ్‌ విద్యను అభ్యసించి అనేక మంది ప్రముఖ స్థానాల్లో ఉన్నారు. బెల్‌ సీఎండీ శాస్త్రి, శాంత బయోటెక్‌ అధినేత, పద్మ విభూషణ్‌ వరప్రసాద్‌రెడ్డి, మెట్రో సీఎండీ, పద్మ విభూషణ్‌ శ్రీధర్‌, ఉన్నత విద్య ముఖ్య కార్యదర్శి శ్యామలరావు, ఐఏఎస్‌లు కృష్ణబాబు, రవిచంద్ర, కృష్ణతేజతో పాటు, జిల్లాకు చెందిన దివంగత ఎస్‌వీ ప్రసాద్‌ (మాజీ ఐఏఎస్‌), ప్రముఖ పారిశ్రా మికవేత్తలు, కేంద్ర రంగ సంస్థల్లో ప్రముఖ స్థానాల్లో ఉన్నవారు, శాసన సభ సభ్యులు ఉన్నారు. జేఎన్‌టీయూ కాకినాడ యూనివర్సిటీ వీసీగా వ్యవహరించిన డాక్టర్‌ రామలింగరాజు, ఏపీపీఎస్‌సీ మాజీ చైర్మన్‌ ఉదయభాస్కర్‌, అనంత పురం మాజీ వీసీ శ్రీనివాసకుమార్‌ ఇదే కళాశా లలో అభ్యసించారు.

### మూడు రోజుల పాటు..

బుధవారం సాయంత్రం ప్రారంభమయ్యే కా ర్యక్రమాలు గురు, శుక్రవారాలు కొనసాగుతా యి. ముఖ్య, ప్రత్యేక అతిథులుగా సౌత్‌ ఏసి యన్‌ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌ ప్రొఫెసర్‌ కేకే అగర్వాల్‌, యూజీసీ మాజీ చైర్మన్‌ ప్రొ.వేదప్ర కాష్‌, ఐఐటీ మద్రాస్‌ నుంచి సీఎస్‌ఈ ప్రొ. డి.జానకిరామ్‌, బెంగళూరు ఎక్స్‌ఈఎంఈ పరిశోధన విభాగం డీన్‌ ఎస్‌ఎంకే భట్టా, ఇన్వెకాస్‌ చైర్మన్‌ దశరథ్‌ గుడె హాజరవుతారు.

### పూర్తయిన ఏర్పాట్లు



ఇంజినీరింగ్‌ కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాం. అదే తరహాలో ఓక్‌ ట్రీ వేడుకల నిర్వహ ణకు కమిటీలు నియమించి, మూడు రోజుల పాటు నిర్వ హణకు అవసరమైన ఏర్పాట్లు చేశాం. ఇదే కళాశాలలో అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరినవారూ ఉన్నారు. వారి సహకారంతో కళాశాలను మరింత అభి వృద్ధి చేసి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే అంద రికీ ఆహ్వానాలు పంపాం. దేశ విదేశాల్లో ఉన్నవారు సైతం స్పందించి, కళా శాల అభివృద్ధికి కృషి చేసి వేడుకలు గుర్తుండిపోయేలా అభివృద్ధికి చేయూత ఇస్తామంటున్నారు. నా హయాంలో ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉంది.

– ప్రొఫెసర్‌ ఎన్‌.మోహనరావు, ప్రిన్సిపాల్‌, జేఎన్‌టీయూకే కళాశాల

### అభివృద్ధికి తోడ్పడాలి



మా స్వస్థలం కాకినాడ. ఇదే కళాశాలలో 1985–87లో ఎం టెక్‌ అభ్యసించి, ఇక్కడే ఈసీఈ ప్రొఫెసర్‌గా విధులు నిర్వ హిస్తున్నాను. 2017–20లో జేఎన్‌టీయూ అనంతపురం వైస్‌ చాన్స్‌లర్‌గా బాధ్యతలు నిర్వర్తించాను. ఇంత చరిత్ర కలిగిన కళాశాల నుంచి ఎందరో విద్యార్థులు విదేశాలతో పాటు, కేంద్ర, రాష్ట్ర సివిల్‌ సర్వీసుల్లో ఉన్నారు. అటువంటి వారందరూ కళాశాల అభివృద్ధికి తోడ్పడాలి. ముఖ్యంగా ఇండస్ట్రీ 4.0 టెక్నాలజీని అనుసంధానం చేసే విధంగా కొత్త కోర్సు ప్రవేశపెట్ట డానికి, దానికి కావాల్సిన సదుపాయాల కల్పనకు సహకారం అందించాలి. ఈ విద్యాలయం 80 ఏళ్లు కొనసాగడమే కాకుండా, వేలాది కుటుంబాలు స్థిర పడేలా తోడ్పడింది.

– ఎస్‌.శ్రీనివాసకుమార్‌, పూర్వ వీసీ, జేఎన్‌టీయూ అనంతపురం


### సీజనల్‌ వ్యాధులపై అప్రమత్తం

జెడ్పీ సీఈఓ లక్ష్మణరావు



అరట్లకట్టలో క్లోరినేషన్‌ను పరీక్షిస్తున్న జెడ్పీ సీఈఓ, సర్పంచ్‌, ఎంపీడీఓ

కరప: గ్రామాల్లో సీజనల్‌ వ్యాధులు వ్యాప్తి చెంద కుండా అప్రమత్తంగా ఉండాలని, పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని జెడ్పీ సీఈఓ వీవీవీఎస్‌ లక్ష్మణరావు అన్నారు. మండల పర్యట నలో భాగంగా మంగళవారం అరట్లకట్ట గ్రామం లో పర్యటించి, పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసి, పంచాయతీ సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను కలిసి, తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఎస్‌డ బ్ల్యూపీసీ కేంద్రాల్లో తడి చెత్త నుంచి కంపోస్టు ఎరువును ఎలా తయారుచేస్తారో వివరించారు. తక్కువ ధరకు లభించే కంపోస్ట్‌ ఎరువును గృ హాల్లో పూల మొక్కలు, కాయగూరల పెంపకానికి వినియోగించవచ్చన్నారు. రైతులు పొలాల్లో ఎరు వుగా వాడుకోవచ్చన్నారు. దీనివల్ల పంచాయతీకి అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. దోమల నివారణకు డ్రెయిన్లలో డిటేట్‌ మందును పిచికారీ చేయించాలని పంచాయతీ సిబ్బందికి చెప్పారు. గ్రామంలో సరఫరా చేస్తున్న తాగు నీటిని సీఈఓ లక్ష్మణరావు పరీక్షించారు. క్లోరినేషన్‌ చేసిన తర్వాతే తాగునీరు సరఫరా చేయాలని సూచించారు. ఆయన వెంట సర్పంచ్‌ గోపి సత్య వేణి, ఎంపీడీఓ ఎం.అనుపమ, డిప్యూటీ ఎం పీడీఓ ఎస్‌వీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్య దర్శి వై.రాంజీ తదితరులు ఉన్నారు.



వైఎస్‌ జగన్‌తో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి, సుంకర సాగర్‌



జగన్‌తో రాగిరెడ్డి, శివప్రసన్న, వెంకటలక్ష్మి

# ప్రజల్లోకి ‘బాబు’ మోసాలు

### అధినేతను కలిసిన ద్వారంపూడి

బోట్‌క్లబ్‌ (కాకినాడ సిటీ): బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ వార్డుల్లో ప్రతి గడ పకు తీసుకు వెళతామని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి వైఎ స్సార్‌ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి తెలిపారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పార్టీ కార్యకర్తలను ద్వారంపూడి ఆయనకు పరిచయం చేశారు. ఇటీవల కాకినాడలో జరి గిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఇచ్చిన మాట ప్రకారం కార్యకర్తలను ఆయన వద్దకు తీసుకువెళ్లారు. కార్యకర్తలతో పాటు పలువురు పార్టీ నేతలు వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని కలి శారు. ద్వారంపూడి వెంట పార్టీ అధికార ప్రతినిధి సుంకర విద్యాసాగర్‌, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రాగిరెడ్డి దీప్తికుమార్‌, నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మహిళా అధ్యక్షురాలు పసుపులేటి వెంకటలక్ష్మి చంద్రశేఖర్‌ తదితరులున్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



అరట్లకట్టలో ఎరువులు, పురుగు మందుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న స్క్వాడ్‌

కరప: ఎరువులు, పురుగు మందుల హోల్‌సేల్‌ స్టాక్‌ జిల్లాలో మాత్రమే సరఫరా చేయాలని అంత ర్‌జిల్లా స్క్వాడ్‌ సూచించింది. కొనుగోలుదారునికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, నిబంధనలు అతిక్ర మిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మండలంలోని అరట్లకట్టలో ఉన్న వెంకటేశ్వర ఎరువులు, పురుగు మందుల హోల్‌సేల్‌, రిటైల్‌ దుకాణాన్ని మంగళవారం విజిలెన్స్‌, ఎన్‌ ఫోర్స్‌మెంట్‌ ఇన్‌స్పెక్టర్‌ పి.శివరామకృష్ణ, ముమ్మిడివరం ఏడీఏ ఎంఏ షంషీ, కరప ఎంఏఓ ఇమ్మిడిశెట్టి సత్య ఆకస్మిక తనిఖీ చేశారు. షాపు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఎరువుల ఇన్వాయిస్‌లు, ఫారం–ఓ, ఈపోస్‌ రిపోర్టుతో గ్రౌండ్‌ బ్యాలెన్స్‌ పరిశీలించారు. బిల్‌ బుక్స్‌, స్టాక్‌ రిజిస్టర్లు తనిఖీ చేశారు. అన్నీ సక్రమంగా ఉన్నట్టు అధికారులు ధ్రువీకరించారు.

# ఘనంగా జయతీర్థ ఆరాధన



జయతీర్థ స్వామిజీ ఆరాధన నిర్వహిస్తున్న మధ్వ పురోహితులు

బోట్‌క్లబ్‌: మధ్వసభ కమిటీ ఆధ్వర్యంలో మంగళ వారం జయతీర్థ స్వామీజీ ఆరాధన ప్రత్యేక కార్యక్ర మాలు ఘనంగా నిర్వహించారు. తొలుత చొల్లంగి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని జయతీర్థ బృందావనానికి మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్‌ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ జరిగింది. అనంతరం రామారావుపే టలోని మధ్వసభ ప్రాంగణంలో మధ్వ పురోహితులు యాతగిరి పరశురామాచార్‌ ఆధ్వర్యంలో నూతన వ స్త్రాలను అందించారు. ఈ సందర్భంగా మద్వేష్‌ మాట్లాడుతూ, జయ తీర్థ గురువుల అనుగ్రహంతో దేశంలో వేలాది మంది సుధా పండితులు మధ్వమత ప్రచారానికి విశేష కృషి చేస్తున్నారన్నారు. జయతీర్థ గురువుల అనుగ్రహంతో శ్రీమద్‌ న్యాయ సుధా గ్రం థాన్ని రచించడం ద్వారా మద్వాచార్యుల విశేష గ్రం థాలు నేటి తరానికి అందించారన్నారు. మధ్వసభ కార్యదర్శి శేషగిరిరావు మాట్లాడుతూ, సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆదేశానుసారం చొల్లంగి ఆలయ ప్రాంగ ణంలోని గురువుల బృందావనాలకు ఆరాధన కార్య క్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. గురు వుల సేవ పూర్వజన్మ సుకృతంగా ప్రతి ఒక్కరూ భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు సుసర్ల వెంకటరమణ, టంకశాల సత్యనా రాయణ మూర్తి, ఉదయగిరి శేషగిరిరావు, కోశాధికారి వేముగంటి రాము, జాగీర్దర్‌ ప్రేమ్‌కుమార్‌, సుసర్ల చలపతిరావు, సుదర్శన్‌ పాల్గొన్నారు.

# బాలల చట్టాలపై అవగాహన కల్పించాలి

### ఐసీడీఎస్‌ సీడీపీఓ లక్ష్మి



శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ

కరప: ప్రజలకు బాలల పరిరక్షణకు అమలుచేస్తున్న చట్టాలు, పథకాలపై అవగాహన కల్పించాలని ఐసీ డీఎస్‌ సీడీపీఓ వై.లక్ష్మి అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్‌ సమావేశ మందిరంలో మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, వీఓఏలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలకు ఏర్పాటుచే సిన బాలల పరిరక్షణ శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. దేవాలయాల్లో జరిగే వివాహాలకు బర్త్‌ సర్టిఫికెట్‌ ద్వారా వయసు ధ్రువీకరణ అయ్యాకే అనుమతించాలన్నారు. అనాథ పిల్లల కోసం అమలు చేస్తున్న మిషన్‌ వాత్సల్య పథకం, పోక్సో చట్టం, పిల్లలను దత్తత తీసుకోవడం తదితర అం శాలను వివరించారు. పౌర హక్కులు, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు జరి పిస్తే చట్టరీత్యా తీసుకునే చర్యలను మహిళా శక్తి సం ఘాలతో నిర్వహించే నెలవారీ సమావేశాల్లో వివ రించాలన్నారు. డీసీపీఓ సీహెచ్‌ వెంకట్రావు, ఎన్‌. లక్ష్మి, చైల్డ్‌ హెల్ప్‌లైన్‌ కోఆర్డినేటర్‌ బి.శ్రీనివాస రావు, డీటీఐసీ ఎన్‌.శ్రీనివాస్‌, కరప పీహెచ్‌సీ డాక్టర్‌ సయ్యద్‌ ఖతీజా సత్తారి అఫ్రోజ్‌, కానిస్టేబుల్‌ కె.అనిత, ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్లు కె.విజయలక్ష్మి, కె.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

**బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి**

కాకినాడ రూరల్‌: గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా బాలల సంక్షేమాధికారి సీహెచ్‌.వెంకట్రావు, ఐసీ డీఎస్‌ కాకినాడ రూరల్‌ ప్రాజెక్ట్‌ సీడీపీఓ వై.లక్ష్మి కోరారు. కాకినాడ రూరల్‌ మండల పరిషత్‌ కార్యా లయంలో మిషన్‌ వాత్సల్య పథకం కింద గ్రామ, మండల స్థాయి బాలల సంరక్షణ, పర్యవేక్షణ కమిటీ సభ్యులకు బాలల పరిరక్షణ చట్టాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహిం చారు. సీడీపీఓ లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో వెంకట్రావు మాట్లాడుతూ, బాలికలకు యుక్త వయసు వచ్చే వరకు వివాహాలు జరపరాద న్నారు. బాలికలపై వేధింపులకు పాల్పడే వారిపై కఠినంగా శిక్షించేందుకు చట్టాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సీడీపీఓ లక్ష్మి మాట్లాడుతూ, ప్రతి నెలా ఒకటో, మూడో శుక్రవారం కమిటీ సభ్యులు సమావేశమయ్యే బాలల సంరక్షణ, పర్య వేక్షణపై చర్యలు తీసుకోవాలన్నారు. బాల్య వివా హాలు జరుపుతున్నట్టు తెలిస్తే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో కో–ఆర్డినేటర్‌ శ్రీని వాస్‌, పద్మశ్రీ, మణి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# వీఓఏ నియామకంపై మహిళల నిరసన



పి.వెంకటాపురంలో నిరసన వ్యక్తం చేస్తున్న డ్వాక్రా మహిళలు

కాకినాడ రూరల్‌: మండలంలోని పి.వెంకటాపురం గ్రామంలో గ్రామ సంఘం తీర్మానం లేకుండా వీఓఏ నియామకం చేయడంపై గ్రామ మహిళలు నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని రామాలయం వద్ద మంగళవారం పెద్దఎత్తున మహిళలు సమావేశ మయ్యారు. గతంలో గ్రామ సంఘంలోని సొమ్ము అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు చేసి, వాటిని తేల్చకుండా నూతన వీఓఏను ఏ విధంగా తీసుకు న్నారని సంఘ అధ్యక్షురాలు పిల్లి సత్యవేణి మీడియా వద్ద ప్రశ్నించారు. గ్రామ సంఘంలో రూ.2 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించిన వారినే వీఓఏగా నియమించారని, గతంలో వీఓ ఏపై ఆరోపణలను అధికారులు నిరూపించలేకపో యారని సంఘ కోశాధికారి పెంకే మంగ చెప్పారు. గ్రామ సంఘం తీర్మానం లేకుండా వీఓఏను నియా మకం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు తెలి పారు. సమావేశంలో డ్వాక్రా సంఘాలకు చెందిన సుశీల, నూకరత్నం, లోవకుమారి, సూర్యకాంతం, సుబ్బలక్ష్మి, మంగాదేవి పాల్గొన్నారు.

# కంటిపాపలా దూడల సంరక్షణ

- పుట్టిన దూడకు జున్నుపాలు పట్టించాలి
- పశువుల్లో పరిశుభ్రత అవసరం
- సూచనలు పాటించాలంటున్న పశు వైద్యులు



ఆర్‌బీ పట్నంలో దూడకు టీకా వేస్తున్న పశువైద్య సిబ్బంది

పెద్దాపురం: దూడలకు బలవర్ధక ఆహారం ఇస్తే బలీయమైన పశువులుగా ఎదుగుతాయి. ఆవులు, గేదెల పాడుగులో పాల సేకరణను చాలా మంది అధిక స్థాయిలో చేస్తుంటారు. దీనివల్ల దూడల్లో వ్యాధి నిరోధక శక్తి లోపించి నీరసిస్తుంటాయి. సక్ర మంగా పోషించకపోతే పది శాతం వరకు దూడల్లో మరణాలు చోటుచేసుకుంటాయి. పుట్టిన ప్రతి దూడను ఆరు నెలలలోపు పశు వైద్యాధికారిని సంప్ర దించి, చెవి పోగు వేయించి, రిజిస్టర్‌ చేయించాలి. ఇలాఉండగా, 20వ పశుగణన ప్రకారం పెద్దాపురం నియోజకవర్గంలో 7,533 ఆవులు, 40,751 గేదెలు, 13,508 గొర్రెలు, 6,450 మేకలు, 1,32,750 కోళ్లు ఉన్నాయి. దూడలు బలంగా ఉండాలంటే ఎటువం టి జాగ్రత్తలు పాటించాలో పశు సంవర్ధక శాఖ అధి కారులు వివరించారు.

**జాగ్రత్తలు పాటించాలి**

పుట్టిన దూడలకు తొలి వారం వరకు తల్లి పశువు నుంచి రెండు పూటలా జున్ను పాలు పట్టించాలి. ఈ జున్ను పాలు తాగించడంతో దూడల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ జున్ను పాలు కూడా పుట్టిన మొదటి 8–12 గంటల్లోపు పట్టిస్తే, అందులో ఉండే రోగ నిరోధక శక్తి దూడలకు కూడా చేరుతుంది. తద్వారా వ్యాధులు అంత త్వరగా ఆశించవు. దూడలూ ఆరోగ్యంగా ఉంటాయి. కొందరు తల్లి పశువు నుంచి పాలు మొత్తం తీయడంతో, దూడ లకు పాలు చాలక నీరసించిపోతాయి. పశు పెంప కందారులు ఈ విషయాన్ని గుర్తించి, దూడలకు కావాల్సినన్ని పాలు వదిలేయాలి. దూడలపై నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తే ఒక్కోసారి అవి మరణించ వచ్చు. సాధారణంగా మొదటి మూడు నెలల్లో దూడ బరువులో (30 కేజీలు ఉంటుంది) పది శాతం పాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఉదయం 1.5 లీటర్లు, సాయం త్రం 1.5 లీటర్ల పాలు ఇవ్వాలి. మూడు నెలల తర్వాత దూడ పచ్చగడ్డి వైపు మళ్లుతుంది, అప్పటి నుంచి పాలివ్వడం క్రమంగా తగ్గించవచ్చు.

### దూడలకు సోకే వ్యాధులు

**అతిసార వ్యాధి**

అపరిశుభ్ర పాత్రలు, షెడ్లలో తడి, బురద ఉండడం , ఆహారాన్ని పరిమితికి మించి పెట్టడంతో అతిసార వ్యాధి సోకుతుంది. దుర్వాసనతో కూడిన నీళ్ల విరేచ నాలతో దూడలు నీరసిస్తాయి. బరువు కోల్పోతా యి. 1–3 వారాల దూడలు ఈ వ్యాధికి లోనవుతా యి. వైద్యుని సలహాతో సల్ఫా, యాంటీ బయా టిక్స్‌, ఐవీ ఫ్లూయిడ్స్‌ ఇస్తూ, డీ హైడ్రేషన్‌ కాకుండా చూసుకోవాలి. దూడ పుట్టిన అరగంటలోపు జున్ను పాలు పట్టించాలి. దూడలకు పరిమితికి మించి పాలను పట్టించరాదు. షెడ్లను పరిశుభ్రంగా, గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా ఉంచాలి.

**తెల్లపారుడు**

కొన్ని రకాల బ్యాక్టీరియాలతో లేగ దూడలకు ఈ వ్యాధి సోకుతుంది. దూడలు విపరీతంగా తెల్లగా పారుతాయి. పారుడుకు ముందు జ్వరం వస్తుం ది. ఆకలి మందగిస్తుంది. చర్మం పొడిగా, గరు కుగా ఉంటుంది. కాళ్లలో సత్తువ లేక నీరసించిపో తాయి.

చికిత్సకు పశు వైద్యుని సలహాతో సల్ఫా యాంటీ బయాటిక్స్‌, ఐవీ ఫ్లూయిడ్స్‌ వాడాలి.

**రక్త విరేచనాలు**

ఎక్కువ పాలు తాగించడంతో సూక్ష్మజీవులు కోక్సిడియా ఆశించి ఈ వ్యాధి వస్తుంది. ఈ వ్యాధి సోకిన దూడల మలం రక్తంతో కూడి ఉంటుంది. పశుశాలను శుభ్రంగా ఉంచడంతో పాటు, సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలి. చికిత్సకు సల్ఫా, ఏంప్రోలియం యాంటీ బయాటిక్స్‌ను వాడుతూ, డీహైడ్రేషన్‌ రాకుండా ఐవీ ఫ్లూయిడ్స్‌ కూడా ఇవ్వాల్సి ఉంటుంది.


**నిమోనియా (ఊపిరితిత్తుల వ్యాధి)**

బ్యాక్టీరియా, వైరస్‌ల ద్వారా ఈ వ్యాధి సోకుతుం ది. షెడ్లలో తేమ ఎక్కువగా ఉండడం, చలిగాలుల నుంచి సరైన రక్షణ లేకపోవడంతో ఈ వ్యాధి వ్యాపి స్తుంది. ఈ వ్యాధి సోకిన దూడలకు జ్వరం వచ్చి, శ్వాస ఇబ్బందికరంగా ఉంటుంది. ఆకలి మందగి స్తుంది. కళ్లు, ముక్కు నుంచి నీరు, కఫం వస్తుంది. దూడలు చనిపోయే అవకాశం కూడా ఉంది. చికిత్సకు పశుశాలలను శుభ్రంగా ఉంచాలి. చలిగా లుల నుంచి దూడలను రక్షించాలి. సల్ఫాతో పాటు లింకోమైసిన్‌ లాంటి యాంటీ బయాటిక్స్‌ను, ఐవీ ఫ్లూయిడ్స్‌ను వైద్యుని సలహాతో వాడాలి.

**కీళ్ల జబ్బు–బొడ్డు వాపు**

దూడ బొడ్డు సంచికి సూక్ష్మ జీవులు ఆశించడంతో ఈ వ్యాధి సోకుతుంది. బొడ్డు నరం సరిగా వేరు చేయకపోవడం, కత్తిరించడంలో అజాగ్రత్తలతో ఈ వ్యాధి వస్తుంది. దుర్వాసనతో కూడిన చీము కారుతుంది. సూక్ష్మజీవులు కీళ్లకు కూడా వ్యాపించి కీళ్ల వాతం వస్తుంది. చికిత్సకు పుట్టిన వెంటనే దూడ బొడ్డు నరాన్ని టింక్చర్‌ అయోడిన్‌ ముం చిన దూదితో అద్దాలి. బొడ్డు ఊడే వరకు పరి శుభ్రమైన స్థలంలో దూడను ఉంచాలి.

# శరీర పునర్నిర్మాణమే ప్లాస్టిక్‌ సర్జరీ



విష్ణువర్ధన్‌ను ఆహ్వానిస్తున్న రత్నభూషణ్‌ బృందం

కాకినాడ క్రైం: శరీర పునర్నిర్మాణానికి మూలా ధారం ప్లాస్టిక్‌ సర్జరీయేనని రంగరాయ వైద్య కళా శాల (ఆర్‌ఎంసీ) ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ అత్తలూరి విష్ణు వర్ధన్‌ అన్నారు. మంగళవారం వరల్డ్‌ ప్లాస్టిక్‌ సర్జరీ డే సందర్భంగా కాకినాడ జీజీహెచ్‌లోని ఎస్‌పీఎం లెక్చర్‌ గ్యాలరీలో ప్లాస్టిక్‌ సర్జరీ హెచ్‌వోడీ డాక్టర్‌ బడుగు రత్నభూషణ్‌ అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథి లుగా డాక్టర్‌ విష్ణువర్ధన్‌, జీజీహెచ్‌ సూపరింటెండెం ట్‌ డాక్టర్‌ లావణ్యకుమారి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, ప్రతి డిపార్ట్‌మెంట్‌లో ప్లాస్టిక్‌ సర్జన్‌ అవసరం ఉంటుందని తెలిపారు. శస్త్రచికిత్స అనం తరం శరీరం గత రూపును సంతరించుకునేందుకు ప్లాస్టిక్‌ సర్జరీ ఎంతగానో దోహదపడుతుందన్నారు. కాకినాడ జీజీహెచ్‌లో హెచ్‌వోడీ ఆధ్వర్యం లో నాణ్యమైన ప్లాస్టిక్‌ సర్జరీ సేవలు కొనసా గుతున్నాయని పేర్కొ న్నారు. ప్లాస్టిక్‌ సర్జరీ కేవలం అందానికి మాత్రమే కాదని, శస్త్ర చికిత్సలో ఓ కీలక మైన ప్రక్రియ అని తెలిపారు. ఈ సద స్సులో ప్లాస్టిక్‌ సర్జరీ అసోసియేట్‌ ప్రొఫెసర్‌ డాక్టర్‌ ఎంఎస్‌ భారతి, అసిస్టెంట్‌ ప్రొఫెసర్‌ డాక్టర్‌ రమేష్‌ సహా వివిధ విభాగాలకు చెందిన 200 మంది వైద్యులు పాల్గొన్నారు.